తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
17 మే 2026
పేజీలు : 08

- చందానగర్ పిజెఆర్ స్టేడియంలో ఘనంగా 3-ఏ సైడ్ వాలీబాల్ టోర్నమెంట్
- కట్ల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలురు, బాలికల విభాగాల్లో పోటీలు
- మొదటి బహుమతి 10 వేలు, రెండోది 5 వేలు



# ఆట ఆడుదాం

## యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడమే లక్ష్యం



**శేరిలింగంపల్లి, మే 16 (జనంసాక్షి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని పిజెఆర్ స్టేడియంలో కీర్తిశేషులు కట్ల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 3-ఏ సైడ్ వాలీబాల్ టోర్నమెంట్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. శని, ఆదివారాలు (మే 16, 17) రెండు రోజులపాటు ఈ టోర్నమెంట్‌ను ఔత్సాహికుల వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాలిదాస్ జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. తెలంగాణ 3-ఏ-సైడ్ వాలీబాల్ అసోసియేషన్ సహకారంతో బాలురు, బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో ఈ టోర్నమెంట్ నిర్వహణ గమనార్హం. ఈ సందర్భంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు సరైన వేదిక అందించడం ద్వారా వారి నైపుణ్యాలను వెలికి తీయడమే ఈ టోర్నమెంట్ లక్ష్యమని అన్నారు. బాలుర విభాగంలో అండర్-14, అండర్-21 వయోవర్గాల్లో పోటీలు నిర్వహిస్తుండగా, బాలికలకు ఓపెన్ కేటగిరీలో అవకాశం కల్పించారు. ప్రతి జట్టులో నలుగురు ఆటగాళ్లు ఉండగా, మైదానంలో ముగ్గురు మాత్రమే ఆడే నిబంధనలతో నాకౌట్ పద్ధతిలో బెస్ట్ ఆఫ్ త్రీ సెట్స్‌తో మ్యాచ్‌లు జరుగుతున్నాయి. శనివారం నిర్వహించిన పోటీలకు యువత నుంచి అనూహ్య స్పందన వచ్చిందని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. విజేతలకు ఆకర్షణీయ బహుమతులు అందించనున్నారు. మొదటి బహుమతి 10 వేల రూపాయలు, రెండో బహుమతి 5 వేల రూపాయలు. అండర్-14 బాలుర విభాగంలో ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు. పాల్గొనే ఆటగాళ్లు తప్పనిసరిగా ఒరిజినల్ ఆధార్ కార్డును వెంట ఉంచుకోవాలని నిర్వాహకులు తెలిపారు. క్రీడాభిమానులు, యువ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కట్ల చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కీర్తిశేషులు కట్ల మల్లారెడ్డి సేవలను స్మరించుకుంటూ యువతకు ప్రేరణ అందించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు.

---

### కరడు కట్టిన అంతర్రాష్ట్ర సైబర్

# ముఠా గుట్టురట్టు

ఆరుగురు అరెస్ట్.. 77.75 లక్షలు కొల్లగొట్టిన వైనం

- ఈ-సిమ్ మార్పిడి ద్వారా మోసం
- సిటీ బ్యాంక్ అధికారులమని నమ్మించి ఓటీపీలు
- 15 లక్షల నగదు, మొబైల్స్, ల్యాప్‌టాప్ స్వాధీనం
- ప్రజలు జాగ్రత్త.. తెలియని డివైస్‌ల్లో సిమ్ వేయవద్దు




లోపలి పేజీలో

**శేరిలింగంపల్లి, మే 16 (జనంసాక్షి):** సిటీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ విభాగం అధికారులమని నమ్మించి ఈ-సిమ్ కార్డులను ఫిజికల్ సిమ్‌లుగా మార్చి, ఓటీపీలను రాబట్టి బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బును డైవర్ట్ చేసి 77.75 లక్షల రూపాయలు కొల్లగొట్టిన అంతర్రాష్ట్ర సైబర్ ముఠా గుట్టురట్టైంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనలో పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన ఆరుగురు ముఠా సభ్యులను సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ విభాగం అదుపులోకి తీసుకుంది.

---

### అంగరంగ వైభవంగా శనేశ్వర

# స్వామికి తైలాభిషేకం

ప్రత్యేక దర్శనం చేసుకున్న డిప్యూటీ సీఎం సతీమణి, చేవెళ్ల ఎమ్మెల్యే

- శ్రీశ్రీశ్రీ మంగళ శక్తి వెంకటగిరి ఆశ్రమం సిరిపురం శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు
- కార్య నిర్వహణ అధికారి నరేందర్

లోపలి పేజీలో

---

# క్రీడా ప్రాంగణాన్ని కబ్జాకోరుల నుంచి కాపాడాలి

- జగ్గంగూడ కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్
- ప్రభుత్వ స్థలం దుర్వినియోగం
- రెవెన్యూ అధికారులు కబ్జాకోరులకు అనుకూలం
- మేడ్చల్ జిల్లాలో అధికారుల వైఖరి ప్రశ్నార్థకం
- సోమవారం రహదారి దిగ్బంధన ప్రజా నిరసన



లోపలి పేజీలో

---

# మాదాపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

## 75 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

- గోకుల్ ఫ్లాట్స్, మాతృశ్రీ నగర్‌లో ప్రారంభం
- దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం
- శేరిలింగంపల్లిని అగ్రగామిగా తీర్చిదిద్దుతా
- రేవంత్ మార్గదర్శకత్వంలో అభివృద్ధి ప్రయాణం



**శేరిలింగంపల్లి, మే 16 (జనంసాక్షి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని, దీని ద్వారా గ్రేటర్ పరిధిలో శేరిలింగంపల్లికి అగ్రతాంబూలం అందించి తీరుతానని రాష్ట్ర ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. ఈ మేరకు మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ఫ్లాట్స్, మాతృశ్రీ నగర్ ప్రాంతాల్లో 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శనివారం ముఖ్య అతిథిగా హాజరై టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. జలమండలి అధికారులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, మాదాపూర్ డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. గోకుల్ ఫ్లాట్స్, మాతృశ్రీ నగర్ కాలనీల్లో చాలా కాలంగా భూగర్భ డ్రైనేజీ సమస్య వల్ల కొద్దిపాటి వర్షానికి నీరు రోడ్లపైకి చేరి స్థానికులు, పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు

లోపలి పేజీలో

# నూతన బోరు మోటారు ప్రారంభం



**కేశంపేట మే 16 (జనం సాక్షి ):** మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీ ఐదవ వార్డులో నూతన బోరు మోటారును గ్రామ సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్ ప్రారంభించారు. కాలనీలో నీటి కొరత ఏర్పడి కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో సమస్యను ఐదవ వార్డు సభ్యులు పుట్నాల అనూష రాజు సర్పంచ్ హైమావతి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ ఎస్డిఎఫ్ నిధులతో బోరు మోటార్ ను ఏర్పాటు చేయించారు. నీటి ఎద్దడి తీరడంతో కాలనీవాసులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సర్పంచ్ హైమావతి జగదీశ్వర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి దర్శన్ , గ్రామపంచాయతీ కార్యదర్శి జగన్, వార్డు సభ్యులు శ్రీను గౌడ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వట్టెల అంజయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కద్తాల శ్రీధర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు శంకర్ , మామిడి అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

# ఓటు విలువను ప్రతి పౌరుడికి తెలియ చేసే విధంగా బిఎల్ఏలు పనిచేయాలి

## బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**నిజాంపేట్ మే 16 (జనం సాక్షి)** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు శనివారం సిఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి సమావేశానికి నిజాంపేట్ సర్కిల్ కు చెందిన నాయకులకు, బిఎల్ఏలకు అవగాహన సదస్సు కు హాజరు కాగా ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటించవలసిన నియమ, నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఓటు విలువను ప్రతి పౌరుడికి తెలియజేస్తూ ప్రతీ ఓటర్, ఓటరు జాబితాలో ఉండేలా బిఎల్ఏలు, నాయకులు బిఎల్ఓలు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. 2002 జనాభా ప్రాతిపదికన ఎన్నికల సంఘం అద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో నిజమైన ఓటర్లను గుర్తించడంతో పాటు, డూప్లికేట్ ఓట్లు, పర్మినెంట్ మైగ్రేటెడ్ ఓట్లు, అసలు మనుషులు లేని పేర్లతో ఉన్న ఓట్లను గుర్తించడం, కుటుంబ సభ్యుల ఓట్లను మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, ఇంకా ఏమైనా చేర్పులు, మార్పులు ఉంటే వాటిని సరిదిద్దేలా నాయకులు, బిఎల్ఏలు, సంక్షేమ సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్స్, యువత ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలను చైతన్య పరుస్తూ అధికారులను సమన్వయ పరుచుకుంటూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలనేలా పనిచేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా నాయకులు, బిఎల్ఏలు అప్రమత్తతో పనిచేయాలన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంకై చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, నూతన కమిటీల నియామకంతో పాటు పార్టీ బలోపేతానికి మరింత ప్రజల్లోకి ఎలా దూసుకువెళ్లాలనే చేపట్టవలసిన కార్యాచరణను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, పలు డివిజన్లకు చెందిన పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పలు సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా నాయకురాల్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి

## సిపిఎం దుండిగల్ గండి మైసమ్మ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి



**నిజాంపేట్ మే 16( జనం సాక్షి)** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ రేటులను తక్షణమే తగ్గించాలని సిపిఎం దుండిగల్ గండి మైసమ్మ మండల కమిటీ ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తాలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ దుండిగల్ గండిమైసమ్మ మండల కన్వీనర్ లింగస్వామి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ రేట్లు పెంచడం వలన పేదలు సామాన్యులు మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే రేట్లు పెంచడం చాలా విడ్డూరమని, ఎన్నికల కంటే ముందు ఎట్టి పరిస్థితుల్లో డీజిల్ పెట్రోల్ గ్యాస్ ఆయిల్ రేట్లు పెంచబోమని దేశ ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట బిజెపికి కొత్త కాదని మరోసారి నిరూపించారని తెలిపారు. డీజిల్ పెట్రోల్ రేట్లు పెరగడం వలన నిత్యవసర వస్తువుల రేట్లు అన్ని పెరుగుతాయని అన్నారు ఇప్పటికే పెరిగిన ధరలతోటి కుటుంబాలు కలవడం చాలా కష్టంగా ఉందని పేదలు మరింత పేదలుగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే ఉపాధి అవకాశాలు తగ్గిపోయి కుటుంబాలు గడవడం సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, పెరిగిన ధరలతో మరింత ఇబ్బందులు పడతారని తెలిపారు .కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలందరూ తిరుగుబాటు చేయాలని కోరారు. ధరలు తగ్గేవరకు ప్రజలందరూ పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం స్థానిక నాయకులు లింగం ప్రసాద్ నరసింహ రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# త్రాగునీటి సమస్యపై బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తున్నాయి

## శేఖర్ ముదిరాజ్



**రాజేంద్రనగర్,మే16(జనంసాక్షి)** కిస్మత్‌పూర్ 122 డివిజన్‌లో బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ చేపట్టిన "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమంపై రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ తీవ్ర విమర్శలు చేశారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమైందని, ఇప్పుడు అదే సమస్యపై ఆందోళనలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. మిషన్ భగీరథ పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పుకున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజలకు సరైన నీటి సదుపాయం కల్పించలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. త్రాగునీరు, విద్యుత్, ఉపాధి, రైతులు, మహిళల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శేఖర్ ముదిరాజ్ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేయడంలో పోటీ పడుతున్నాయని విమర్శించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ మాత్రమే నిజాయితీగా పనిచేస్తోందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని శేఖర్ ముదిరాజ్ స్పష్టం చేశారు.

# ఉప్పల్ జోన్‌లో విజయవంతంగా ఎస్‌సీసీ-2026 కోచింగ్ క్యాంప్

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, స్టడీ కిట్ల పంపిణీ



**ఉప్పల్, మే 16 (జనం సాక్షి):** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్న ఎస్‌సీసీ–2026 కోచింగ్ క్యాంప్ ఉప్పల్ జోన్‌లో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, స్టడీ కిట్లను పంపిణీ చేశారు. పోటీ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఈ కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రోత్సాహం అందించడం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామీణ మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఇలాంటి కోచింగ్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులకు అందజేసిన ప్రతి బ్యాగ్ వారి భవిష్యత్తుకు ఒక ముందడుగని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమకు అందించిన ప్రోత్సాహంపై ఆనందం వ్యక్తం చేశారు. చదువుకు అవసరమైన సామగ్రి అందించడం వల్ల మరింత ఉత్సాహంగా సన్నద్ధమయ్యే అవకాశం లభించిందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని నిర్వాహకులు తెలిపారు. యువతలో పోటీ స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఉన్నత లక్ష్యాల సాధనకు మార్గనిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చీర కొంగు ద్విచక్ర వాహనంలో చిక్కుకొని మహిళ మృతి



**రాజేంద్రనగర్, మే16(జనంసాక్షి)** నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. షేక్‌పేట్‌కు చెందిన బానోత్ ధర్మిని (56) చీర కొంగు ద్విచక్ర వాహనం వెనుక చక్రంలో చిక్కుకోవడంతో కిందపడిపోయి తలకు తీవ్ర గాయాలపాలై మృతి చెందారు. ఎస్ఐ మునీందర్ ప్రకారం శుక్రవారం రాత్రి బానోత్ సంతోష్ (33) తన తల్లి ధర్మినితో కలిసి ద్విచక్ర వాహనం నం. టీజీ24ఏ0502పై ఖానాపూర్‌లోని కీర్తి మసాలా హోటల్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా, ఖానాపూర్ చెక్‌పోస్ట్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణిస్తున్న సమయంలో ధర్మిని ధరించిన చీర కొంగు వాహనం వెనుక చక్రానికి చుట్టుకోవడంతో ఆమె రోడ్డుపై పడిపోయారు. తీవ్రంగా గాయపడిన ధర్మినిని వెంటనే గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై నార్సింగ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రామంతాపూర్ డివిజన్ అభివృద్ధి పనులపై
# జలమండలి ఎండీని కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### రూ.2.57 కోట్ల అభివృద్ధి పనులకు వినతిపత్రం



**రామంతాపూర్ / ఉప్పల్, మే 15 (జనం సాక్షి):** రామంతాపూర్ డివిజన్ పరిధిలో చేపట్టాల్సిన తాగునీరు, మురుగునీటి పారుదల అభివృద్ధి పనులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి ఎండీ అశోక్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గంథం నాగేశ్వరావు పాల్గొన్నారు. వార్డు నంబర్-26 రామంతాపూర్ పరిధిలో పాతబడిన మురుగునీటి పైపులు, తాగునీటి లైన్ల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తరచూ పైపులు దెబ్బతినడం, కాలుష్య సమస్యలు, మురుగునీటి నిల్వల కారణంగా కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూ నగర్ కమిటీ హాల్ సమీపంలో దెబ్బతిన్న 200 ఎంఎం ఎస్‌డబ్ల్యూజీ మురుగునీటి లైన్ స్థానంలో 300 ఎంఎం కొత్త పైప్‌లైన్ నిర్మాణం, ఎండోమెంట్ కాలనీ స్ట్రీట్-1లో కొత్త మురుగునీటి పైప్‌లైన్ ఏర్పాటు, రక్త మైసమ్మ ఆలయం -- రాంశంకర్ నగర్ వద్ద కొత్త మురుగు లైన్ మరియు తాగునీటి లైన్ నిర్మాణం వంటి పనులను ప్రతిపాదించారు. అలాగే గాంధీనగర్, శ్రీరామ కాలనీ, గణేష్ నగర్, నేతాజీ నగర్, రాజేంద్రనగర్, ప్రగతి నగర్, గోఖలే నగర్ తదితర ప్రాంతాల్లో పాతబడ్డ హెచ్‌డీపీఈ వాటర్ లైన్ల స్థానంలో కొత్త డీఐ లైన్లు వేయాలని, పూడిక పేరుకుపోయిన మురుగునీటి లైన్లను పునర్నిర్మించాలని కోరారు. రామంతాపూర్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో తరచూ నీటి కాలుష్యం సమస్య తలెత్తుతోందని, పాత నీటి సరఫరా లైన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే వివరించారు. ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు అత్యవసరంగా కొత్త నీటి సరఫరా లైన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తం రూ.2 కోట్ల 57 లక్షల అంచనా వ్యయంతో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల జాబితాను జలమండలి ఎండీకి అందజేశారు. సమస్యలను వివరంగా విన్న అశోక్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి, అధికారులతో సమీక్ష నిర్వహించి సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం తమ బాధ్యత అని, రామంతాపూర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు, మురుగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయితే రామంతాపూర్ డివిజన్‌లో తాగునీటి సమస్యలు, మురుగునీటి పారుదల సమస్యలు గణనీయంగా తగ్గుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాత పైపులైన్ల కారణంగా తరచూ ఎదురవుతున్న కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు మరియు జలమండలి అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూలర్ల పంపిణీ

- కాళేరు యమునాబాయి ట్రస్ట్ -ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పంపిణీ



**ఉప్పల్ మే 16 ( జనం సాక్షి ):** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మధ్యాహ్నం కాళేరు యమునాబాయి ట్రస్ట్ మరియు ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా) సంయుక్త ఆధ్వర్యంలో కూలర్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా కూలర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి తీవ్రత అధికంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులు, వైద్య సిబ్బందికి చల్లని వాతావరణం కల్పించేందుకు ఈ కూలర్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సమాజ సేవ లక్ష్యంగా పనిచేస్తున్న కాళేరు యమునాబాయి ట్రస్ట్ ప్రతినిధులను, అలాగే ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూనే సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు అవసరమైన సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని, సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చే సంస్థలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కాళేరు యమునాబాయి ట్రస్ట్ చైర్మన్ కాళేరు జై నవీన్ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా గత పదేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. త్వరలోనే క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ కార్యక్రమం చేపట్టడంతో పాటు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌశీల్యారాణి, ఫార్మసిస్ట్ నగేష్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆనందా నరసింహారెడ్డి, ముఖ్య సలహాదారులు కంచుకట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పయ్యావుల సంతోష్, ఉపాధ్యక్షులు ఎడపాక సురేష్, బోడ ప్రవీణ్, ఒరుగంటి నరేందర్, కార్యనిర్వాహణ కార్యదర్శి కే కరుణాకర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ డి దేవకుమార్, సంస్కృతిక కార్యదర్శి షేక్ యాకూబ్ పాషా, కోశాధికారి రెడ్డి మల్ల యాదగిరి తదితరులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడిపల్లి హైస్కూల్‌లో ఘనంగా జిల్లా స్థాయి కళావైభవం కార్యక్రమం



**బోడుప్పల్-జనంసాక్షి** ప్రజాపాలన--ప్రగతి పాలన విద్యా వారోత్సవాలలో భాగంగా పీఎం శ్రీ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి "కళావైభవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం,నృత్యం,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోటీలలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు,కళారూపాలను ప్రతిబింబించే ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏఎంఓ వేణు వివిధ మండలాల ఎంఈఓలు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యా అధికారిణి ఐ.విజయ కుమారి విజేతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆమె పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారమే
# గురుకుల టీచర్ల బదిలీలు చేయాలి

**ముషీరాబాద్, మే 16 (జనం సాక్షి)** రాష్ట్రంలోని అన్ని సొసైటీల గురుకుల పాఠశాల టీచర్ల బదిలీలు విద్యాశాఖ జారీచేయబోయే మార్గదర్శకాలకనుగుణంగా మాత్రమే నిర్వహించాలని టియస్‌యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు చావ రవి ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలపై నిషేదం ఎత్తి వేస్తు జి.ఓ. యంయస్ నెం. 38ని జారీ చేసిందని ఆ ఉత్తర్వుల ప్రకారం కేవలం మినిస్టీరియల్ సిబ్బందికి మాత్రమే బదిలీలు చేయాలని, ఈ మార్గదర్శకాలు ఉపాధ్యాయులకు వర్తించవు అని టియస్‌యుటిఎఫ్ అభిప్రాయ పడింది. జి.ఓ.38 లోని నిబంధన 8 (ఎ) ప్రకారం ఉపాధ్యాయులకు సంబంధించి విద్యాశాఖ ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసుకొనుటకు అవకాశం కల్పించిందని అయితే ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎక్కువ మంది జనాభా గణన విధులలో ఉన్నందున జూలై, ఆగస్టు మాసంలో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టుటకు మార్గదర్శకాలు రూపొందించాలని టియస్‌యుటిఎఫ్ డిమాండ్ చేసింది. మే 2న జరిగిన జెఎసి సమావేశంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోగా, బదిలీలు ఉపాధ్యాయులకు అనుకూలమైన పద్ధతిలోనే నిర్వహించుకోవాలని సిఎం స్పష్టంగా చెప్పారన్నారు. అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు ఒకే విధమైన నిబంధనలతో ఒకే సమయంలో బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని శుక్రవారం జరిగిన సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ప్రాతినిధ్యం చేయడం జరిగిందన్నారు. ఇటీవల కొన్ని గురుకులాల యాజమాన్యాలు ఉపాధ్యాయ బదిలీలను జి.ఓ. 38 ప్రకారమే చేపట్టుటకు ప్రయత్నిస్తున్నాయని ఇది నిబంధనలకు విరుద్ధం కనుక టియస్‌యుటిఎఫ్ ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. గురుకుల యాజమాన్యాలు విద్యాశాఖ మార్గదర్శకాలు జారీ అయిన తర్వాత మాత్రమే ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని టిఎస్ యుటిఎఫ్ కోరింది.

# దోపిడీ కేసు చేదించిన పోలీసులు

### అంతరాష్ట్ర నిందితులు అరెస్ట్, ఒకరు పరారీ



**షాబాద్, మే 16(జనం సాక్షి);** చాకచక్యంగా వ్యవహరించి దొంగతనం కేసును చేదించి ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేయగా మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. మే 7 వ తారీఖున మండల పరిధిలోని మద్దూరు గేటు వద్ద బుగ్గని గూడ గ్రామానికి చెందిన రెడ్డిమోని భారతమ్మ(55) బస్సు దిగి నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగులు ఒంటరిగా ఉన్న భారతమ్మను అడ్డగించి మూడు తులాల ఐదు గ్రాముల బంగారు పుస్తెలతాడు తో నాలుగు గ్రాముల పుస్తెలను లాక్కుని వెళ్లగా బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, డిసిపి యోగేష్ గౌతమ్ పర్యవేక్షణలో ఏసిపి కిషన్, షాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తదితరుల బృందంతో నిందితులను ఉత్తరప్రదేశ్ కు చెందిన వారీగా గుర్తించగా ప్రస్తుతం మహేశ్వరం అమీర్పేట లో కూలీలుగా పనిచేస్తూ ఒంటరిగా ఉన్న వ్యక్తులను టార్గెట్ చేసి దోపిడీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక బృందంతో ఉత్తరప్రదేశ్ కు వెళ్లి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి పదివేల రూపాయల నగదు స్వాధీనం చేసుకొని, మరో ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలుపుతూ. కేసును విజయవంతంగా చేదించిన పోలీసు అధికారులను కమిషనర్ అభినందించారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం

- శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలి
- ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్




**బోడుప్పల్-జనంసాక్షి** బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్ సూచించారు. శుక్రవారం మేడిపల్లిలోని ఎం.కే.బి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో మేడిపల్లి డివిజన్ పరిధిలోని మేడిపల్లి, పోచారం,ఘట్‌కేసర్,చర్లపల్లి పోలీస్ స్టేషన్ల పరిధికి చెందిన ప్రజలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప్పల్ ఏ డీసీపీ వెంకట రమణ,మేడిపల్లి ఏసీపీ మోహన్ కుమార్, పాల్గొని మాట్లాడారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద ఘటన లేదా సమస్య తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని,సామరస్య వాతావరణాన్ని కాపాడాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పండుగ వేళ పోలీసు శాఖతో ప్రజలు సహకరించి శాంతిభద్రతలు పరిరక్షించడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ చింత శంకరయ్య,పోచారం,ఘట్‌కేసర్,చర్లపల్లి పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి



**అబ్దుల్లాపూర్ మెట్, మే 16 (జనం సాక్షి ):** పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో పెద్ద అంబర్‌పేట్ అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆందోజు రవీంద్ర చారీ , ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడీ కార్పొరేట్ సంస్థలైన అంబానీ, ఆదానీలకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ, పెరిగిన ఇంధన ధరల ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరలను తగ్గించాలని, లేకపోతే ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ధర్నా అనంతరం పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీకేసీ జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, రైతు సంఘం నాయకులు మాధవరెడ్డి, సైదులు ముదిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు, ఆవుల యాదగిరి, మంగళపల్లి రవి, పానుగంటి సాయిలు, దవుల రాములు, పావిరాల అశోక్, అనిల్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేష్ నాయక్, మండల కార్యవర్గ సభ్యులు, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి,పీర్జాదిగూడలో మౌలిక వసతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### జోనల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నేత తుంగతుర్తి రవి వినతి



**బోడుప్పల్-జనంసాక్షి** మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్ల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి శనివారం ఉప్పల్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి కాలనీ,బీపీఎం కాలనీతో పాటు పలు కాలనీల ప్రజలు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని,మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అలాగే గుంతల మయంగా మారిన అంతర్గత రహదారులను వెంటనే మరమ్మతులు చేసి కొత్త సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని కాలనీలకు క్రమబద్ధంగా స్వచ్ఛమైన తాగునీటి సరఫరా చేపట్టాలని జోనల్ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ చింతం,వైస్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి కృష్ణారెడ్డి,జాయింట్ సెక్రటరీ జగతి శ్రీనివాస్,జలగం శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య అన్నదానం

### హిందూ సంప్రదాయంలో మహా పుణ్యకార్యంగా భావిస్తారు

### బ్రహ్మాదండి నాగేశ్వరరావు మంజుల



**హయత్ నగర్, మే16 (జనం సాక్షి)** ఎల్‌బీనగర్ పరిధిలోని మాధవ నగర్ కమిటీ హాల్‌లో అమావాస్య సందర్భంగా బ్రహ్మాదండి నాగేశ్వరరావు, మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి మాధవ నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అమావాస్య రోజున అన్నదానం చేయడం హిందూ సంప్రదాయంలో మహా పుణ్యకార్యంగా భావిస్తారని తెలిపారు. పితృదేవతలకు తర్పణాలు చేసి వారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రణీత్, ఉయ్యాల యాదయ్య గౌడ్, ముగుతాల విజయ్ గౌడ్, దీపక్ ముదిరాజ్, బి. వంశీ, శ్రావణి, వరుణ్, శిరీష, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలి
- సీసీఐ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి
- సిఐటీయు డిమాండ్



**తాండూరు మే 16(జనంసాక్షి)** సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తాండూరు మండలం కరణ్ కోట్ సీసీఐ సిమెంట్ కంపెనీ ముందు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ సిఐటియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి శరణప్ప మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గ చరిత్రలో మే1వ తేదీ, ఒక సాధారణ రోజు కాదు. అది కార్మికుల చెమట, త్యాగం, పోరా టం, ఐక్యతకు ప్రతీక. ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో వీధుల్లో ప్రాణాలు అర్పించిన కార్మికుల స్ఫూర్తిని గుర్తు చేసే రోజు. కార్మికులకు హక్కులు ఎవరూ దానం చేయలేదని, పోరాడితేనే సాధించుకోవ చ్చని నేర్పిన చారిత్రక మైన రోజు మేడే సందర్భం. మేడే కేవలం జ్ఞాపక దినం కాదు; కార్మిక వర్గ భవిష్యత్తు కోసం కొత్త సంకల్పం తీసుకునే పోరాట దినం. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం నేడు దేశంలో అమల్లోకి తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులపై తీవ్రమైన దాడికి గురిచేస్తున్నాయి. దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను ఒకే గొడుగుకిందకి తెచ్చినట్టు చెప్పినా, అసలు ఉద్దేశం యజమా నులకు మరింత స్వేచ్ఛ ఇవ్వడం, కార్మికులను మరింత అసురక్షిత పరిస్థితుల్లోకి నెట్టడం. పని గంటలు పెరగడం, కనీస వేతనాలు పెంపు లేకుండా చేయడం, యూనియన్ హక్కులు బలహీనపరచడం, సమ్మె హక్కుపై పరిమితులు విధించడం, కాంట్రాక్టు ఉద్యో గాలను విస్తరించడం, లాంటి తది తర అంశాలు ఈ లేబర్ కోడ్స్‌లో దాగి ఉన్నాయి. ఇవి కార్మిక సంక్షేమా నికి కాదు, కార్పొరేట్ లాభాలకు సేవ చేసే విధానాలుగా ప్రభుత్వం రూపొం దించినది. ప్రత్యేకంగా అసంఘటిత రంగ కార్మికులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, మహిళా కార్మికులు, యువత ఈ లేబర్‌కోడ్స్ ప్రభావానికి ఎక్కువగా గురవుతారు. ఇప్పటికే ఉపాధి భద్రత లేకుండా, తక్కువ వేతనాలతో, సామాజిక భద్రత లేకుండా జీవిస్తున్న కోట్లాది మంది కార్మికుల జీవితాలు మరింత కష్టాల్లో పడే ప్రమాదం ఉంది. "సంస్కరణల" పేరుతో వస్తున్న ఈ మార్పులు వాస్తవానికి కార్మిక వర్గాన్ని బలహీనపరచే చర్యలు తప్ప మరొకటి కాదు. మేడే మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నది-కార్మిక వర్గం ఐక్యమైతే ఏ దాడినైనా ఎదుర్కోగలదు. గతంలోనూ కార్మికులు సంఘటిత శక్తితోనే కనీసవేతనం, పనిగంటలు, సెలవులు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక హక్కులను సాధించుకున్నారు. నేడు అదే ఐక్యతతో లేబర్ కోడ్స్‌పై దేశవ్యాప్తంగా ప్రతిఘటన నిర్మించాల్సిన అవసరం ఉంది. ప్రతి ఫ్యాక్టరీలో, ప్రతి కార్యాలయంలో, ప్రతి రంగంలో కార్మికులు ఈ లేబర్‌కోడ్స్ అసలు స్వరూపాన్ని అర్థం చేసుకుని, ఇతరులకు తెలియజేసి, పోరాటానికి సిద్ధం చేయించాలి. లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకించడం అంటే కేవలం ఒక చట్టాన్ని వ్యతిరేకించడం కాదు, అది కార్మిక వర్గ భవిష్యత్తును కాపాడు కోవడం. ఇది నేటి కార్మికుల కోసం మాత్రమే కాదు, రాబోయే తరాల కోసం కూడా అవసరమైన పోరాటం. కార్మిక హక్కులు బలహీనమైతే ప్రజాస్వామ్యం కూడా బలహీన మవుతుంది. ఎందుకంటే కార్మికుడి గౌరవం లేని సమాజం న్యాయమైన సమాజం కాలేదు. ఈ మేడే సందర్భంగా ప్రతి కార్మికుడు ఒక ప్రతిజ్ఞ చేయాలి. లేబర్‌కోడ్స్‌ను తిప్పికొడదాం.. కార్మిక హక్కులను కాపాడుదాం.. కార్మికవర్గ విముక్తి కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం... మేడే స్ఫూర్తి మనలో చైతన్యం నింపాలి. పోరాటమే మార్గమని, ఐక్యతే ఆయుదాం అని గుర్తు చేశారు ప్రభుత్వ రంగల పరిరక్షణ కోసం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని సిసిఐ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య . సిఐటియు సిఐటియు జిల్లా కోశాధికారి బుస్స చంద్రయ్య నాయకులు సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అనంతయ్య చితిన్ నారాయణ శ్రీనివాస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

### తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్ , మే 16 ( జనం సాక్షి ) :** దేశవ్యాప్తంగా శుక్రవారం నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ పై రూ. 3 రూపాయలు పెంచడం అత్యంత దారుణమని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ 16వ వార్డు తట్టి అన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న తరుణంలో తిరిగి ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ పై లీటరుకు మూడు రూపాయలు అదనంగా పెంచి, కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరిచిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరుగుతున్న రాబోయే రోజుల్లో దేశంలో పెట్రోల్, డీజల్ ధరలు ఏమాత్రం పెంచబోమని ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రధాన నరేంద్రమోడీ మాట ఇచ్చారని, మరి ఇప్పుడు ఓట్ల కోసం కల్లబొల్లి కబుర్లు చెప్పి ఎన్నికల ముగిసి మూడు వారాలైనా కాకనే ఒక్కసారిగా పెట్రోల్ డీజిల్ పై అధిక ధరలు పెంచి దేశ ప్రజలను మోసగించడం తగదన్నారు. పెట్రోల్, డీజిల్ పెరగటం వల్ల నిత్యవసర సరుకులు కూడా పెరిగే అవకాశం ఉందని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచడం వల్ల సామాన్య ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నారని వాపోయారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెంచి, సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు.

## ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటర్ జాబితాలో ఖచ్చితత్వం ఎంతో ముఖ్యం కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, మే 16 ( జనం సాక్షి)** రాష్ట్రంలో జరుగనున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమంపై హయత్ నగర్ మండల రెవిన్యూ కార్యాలయంలో ఎం ఆర్ ఓ జానకి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఓటర్ జాబితా అధికారులు పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న సర్ కార్యక్రమం, ఓటర్ జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు, పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటర్ జాబితా ఖచ్చితత్వం ఎంతో ముఖ్యమని, ప్రతి అర్హుడైన పౌరుడు తమ పేరు ఓటర్ జాబితాలో సరిచూసుకొని అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో జరుగనున్న సర్ కార్యక్రమం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా అమలు కావాలని, అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని కోరారు. ప్రజల్లో అవగాహన పెంపొందించి ప్రతి ఒక్కరి ఓటు హక్కు రక్షించబడేలా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. హయత్ నగర్ ప్రజల ప్రయోజనాల కోసం తాను ఎల్లప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, టిఆర్ఎస్ నాయకురాలు సింగిరెడ్డి మల్లేశ్వర్ రెడ్డి, సిపిఎం కీసర నర్సిరెడ్డి, గణేష్ గౌడ్, ఇతర పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శిల్పారామంలో భారీ ఎడ్యుకేషన్ ఫెయిర్



ఉప్పల్, మే 16( జనం సాక్షి ) : విద్యార్థులు తమ భవిష్యత్ విద్యా ప్రణాళికలను సక్రమంగా రూపొందించుకునేందుకు, దేశీయ మరియు అంతర్జాతీయ విద్యా అవకాశాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు ఉప్పల్ శిల్పారామంలో భారీ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించబడుతోంది. ఈ విద్యా ప్రదర్శనలో ప్రముఖ కాలేజీలు, విశ్వవిద్యాలయాలు, విదేశీ విద్యా సంస్థలు, ప్రొఫెషనల్ ట్రైనింగ్ అకాడమీలు పాల్గొని తమ కోర్సులు, అడ్మిషన్ విధానాలు, స్కాలర్‌షిప్ అవకాశాల గురించి విద్యార్థులకు వివరిస్తున్నాయి. ఇంజినీరింగ్, మెడిసిన్, డిగ్రీ, పీజీ, మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ఫార్మసీ, లా, హోటల్ మేనేజ్‌మెంట్, డిజైన్, యానిమేషన్ వంటి పలు విభాగాలకు సంబంధించిన కోర్సులపై ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. విదేశీ విద్యపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు అమెరికా, కెనడా, యూకే, ఆస్ట్రేలియా, యూరప్ తదితర దేశాల్లో ఉన్నత విద్య అవకాశాలు, వీసా ప్రక్రియ, ఫీజు నిర్మాణం, స్కాలర్‌షిప్‌లు, పార్ట్‌టైమ్ ఉద్యోగ అవకాశాలపై నిపుణులు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా కెరీర్ గైడెన్స్ సెషన్లు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక వర్క్‌షాప్‌లు కూడా నిర్వహిస్తున్నారు. విద్యార్థుల అభిరుచులు, ప్రతిభ, భవిష్యత్ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని సరైన కోర్సు ఎంపిక ఎలా చేసుకోవాలి, ప్రస్తుతం మార్కెట్‌లో ఏ రంగాలకు ఎక్కువ డిమాండ్ ఉంది, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయనే అంశాలపై నిపుణులు సలహాలు అందిస్తున్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉద్యోగావకాశాల కోసం ఎదురు చూస్తున్న యువతకు ఎంతో ఉపయోగకరంగా మారిందని నిర్వాహకులు తెలిపారు. ఒకే వేదికపై అనేక విద్యాసంస్థల సమాచారం, ఉచిత కౌన్సిలింగ్, స్కాలర్‌షిప్ వివరాలు లభించడం విశేషమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలల కెరీర్‌కు సరైన దిశగా అడుగులు వేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## ప్రభుత్వం కమిటీ వేయడం తెలంగాణ ఉద్యమకారుల విజయమే

### టి యు ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్



**హయత్ నగర్, మే 16 (జనం సాక్షి )** 9 సంవత్సరాలుగా అనేక రూపాల్లో వినతుల రూపంలో మొదలైన ఉద్యమం ప్రజాభవన్ ముట్టడి తో ఒక కార్యరూపం దాల్చిందని, ఈ విజయం తెలంగాణ ఉద్యమకారులకు అంకితం ఇస్తున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జోర్క రామ్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ సర్కిల్ లో అమరవీరుడు శ్రీకాంత్ చారి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు నివాళులర్పించారు. సందర్భంగా జెనిగె విష్ణువర్ధన్ మాట్లాడుతూ చివరి ఉద్యమకారుల వరకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం వేసిన కమిటీ కట్టుబడి ఉండాలని కోరారు. ఒక అడుగు ముందుకు పడినట్టుగా భావిస్తున్నాం. ఇది తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి, రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ప్రజా భవన్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బృందానికి టైం ఇచ్చి ఉన్నతాధికారు లతో చర్చలు జరిపించడం వలన ఆలస్యం లేకుండా, కాలయాపన లేకుండా, జీవో విడుదల చేయడానికి సహకరించిన చిన్నారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యమకారులు అందరికీ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంత యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రత్యేక సహకారం ముసర గారి రాజు గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆడాల యాదయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు తాండ ఉపేంద్ర యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి కిషోర్ లాల్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రాము సాగర్, అబ్దుల్లాపూర్మెట్ మండల ఇన్చార్జి చిత్రం కృష్ణ, లక్ష్మణ్, ఆర్ రజిని, ఉద్యమకారులు,తదితరులు పాల్గొన్నారు.

## పంచ వృత్తులు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలను ఒకే కుల జనాభాగా ప్రకటించి పాలక మండలి వెంటనే ఏర్పాటు చేస్తాం

### బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**హయత్ నగర్, మే 16 (జనం సాక్షి )** విశ్వకర్మ జాక్ ఆధ్వర్యం లో శనివారం రాష్ట్ర రవాణా, వెనకబడిన తరగతుల సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షేమ సలహాదారులు వి. హెచ్. హన్మంతరావు, బి సి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, కమిటీ సభ్యులకు రాష్ట్ర విశ్వకర్మ జాక్ కమిటీ చైర్మన్ రాయబండి పాండురంగాచారి, వైస్ చైర్మన్ నందిపేట రవిందర్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర విశ్వకర్మలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో ఉన్న విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సంఘాలన్నీ కలిసి జేఏసీ ఏర్పడడం శుభ పరిణామం అని మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమైన సమస్యలు 1)రాష్ట్రంలో చేపట్టిన కులగణనలో మా విశ్వకర్మలను, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కుల జనాభా క్రింద ప్రకటించకుండా, వృత్తుల వారిగా ఉన్న మా పంచవృతులను, కులాల జనాభాగా విడివిడిగా విడదీసి ప్రకటించడం వల్ల మా విశ్వకర్మ కులం జనాభా తక్కువ సంఖ్యగా చూపబడడం చేత, వెంటనే ఒకే కులంగా, ఒకే జనాభాగా గజిట్ ఇవ్వాలి. 2) ఇటీవల 18కులాల కార్పొరేషన్లను ప్రకటించారు, అందు కుప్రభుత్వానికి మా అభినందనలు తెలుపుతూ మా విశ్వకర్మలకు కూడా వెంటనే కార్పొరేషన్ పా లకమండలిని ప్రకటించాలి. వారు సానుకూలతను తెలుపుతూ త్వరలో ఒకే కులంగా, ఒకే జనాభాతో పాటు, కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు చేపడతమని హామీ ఇచ్చారు.విడి విడిగా ఉంటే పడిపోతాం..అంతా కలిసిఉంటే నిలబడతాం..అంతా ఒక్కటైతే అనుకున్నది సాధిస్తాం. విశ్వకర్మ జాక్ చైర్మన్ రాయబండి పాండురంగా చారి ఈ సందర్భంగా రాయబండి పాండురంగా చారి, నందిపేట రవీందర్ లు మాట్లాడుతూ మన విశ్వకర్మ ముద్దుబిడ్డల ప్రయోజనం కోసం, మన రాష్ట్రంలో ఉన్న అనేక సంఘాలుగా కొనసాగుతున్న విశ్వకర్మ సోదరులకు విశ్వకర్మ జాక్ తరపున ఇప్పటికైనా నిజాయితీగా కలసి ఆలోచిద్దాం, కలసి నడుద్దాం, కలసి మన విశ్వకర్మ జాతీయుల ప్రయోజనం కోసం పనిచేద్దాం. మనలో ఉన్న అనైఖ్యత వల్ల దశబ్దాలుగా నష్టపోయాం. రాష్టంలో మన జనాభా దామాషా ప్రకారంగా మన వాటా మనం పొందుదాం. అందుకోసం విశ్వకర్మ జాక్ అన్ని సంఘాలతో చిత్త శుద్ధితో పనిచేస్తుందని తెలుపుచున్నాము. మరొక్కసారి మన సంఘాలన్నిటిని కోరుతున్నాం విడి విడిగా ఉంటే పడిపోతాం, అంతా కలిసిఉంటే నిలబడతాం అనుకున్నది సాధిస్తాం. ఇప్పటికే వృత్తులను కులాలుగా ప్రభుత్వం ప్రకటించడం వలన ఇతర కులాల ముందు తక్కువ సంఖ్యగా కనిపిస్తున్నాము. మన కుల వృత్తులైన కమ్మర వడ్రంగ, కంచర, శిల్పికార, అవుసలా (కంసాలి )ఒకే కులం క్రింద ఉన్న వృత్తులను కులాలుగా ప్రకటించినందుకు మనం మేల్కొనకపోతే నష్టపోతాం ఆలోచించండి! ఇప్పటికైనా మనం ప్రభుత్వాన్ని నిలదీసి ఒకే కులంగా ప్రకటింపజేసుకుందాం, కార్పొరేషన్ ఏర్పాటు చేయించుకుందాం. వ్యక్తిగతంగా ఆలోచించ కుండా, సమిష్టి ప్రయోజనమే ముఖ్యమని, రాష్ట్రంలో ఉన్న సంఘాలన్నీ కలసి వస్తారని ఆశిస్తున్నాము. వ్యక్తిగతంగా మనలో, జ్ఞానవంతులమైన, ఆర్థికంగా సంపన్నులమై ఉండవచ్చు, అందుకు మనం గర్విద్దాం! కానీ మన జాతి ఉమ్మడి ప్రయోజనం కోసం కలసి రాకపోతే నష్టానికి కారణం కామా!దయచేసి ఆలోచించండి!! సంఘాల నాయకులారా!మనలో మనకు ఎన్ని అభిప్రాయా బేదాలున్నా జాతి ప్రయోజనం కోసం మాత్రం ఏకంగా ఉందాం, ఒకటిగా నడుద్దాం! మనజాతి కోసం గజం గజం కదిలి – భుజం భుజం కలుపుదాం!! కలసి నడుద్దాం!!! ఒకే మనస్సుతో, ఒకే ఆలోచనతో, అందరం కలసి పనిచేద్దాం !!!! రండి మేలుకోండి మన జాతి మేలు కోసం, మంచి నాయకత్వం ఇద్దాం రారండి.!ఈ కార్యక్రమంలో విశ్వకర్మ జేఏసీ నాయకులు మోత్కూరి మల్లాచారి, మారోజు సునీల్ కుమార్, జయకరణ్ చారి, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

- సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి
- హయత్‌నగర్‌లో సీపీఐ భారీ నిరసన



**హయత్ నగర్, మే 16 (జనం సాక్షి )** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా పెంచుతున్న పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి కర్నే సుజాత అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళన కార్యక్రమానికి సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మోదీ దిష్టిబొమ్మ దహనం చేసి, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకూ ఆకాశాన్ని తాకుతున్న నిత్యావసరాల ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు అందుబాటులో ఉన్నా, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇంధన ధరలను తగ్గించకుండా ప్రజలను దోచుకుంటోందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వల్ల రవాణా ఛార్జీలు పెరిగి ఉప్పు, పప్పుల దగ్గరి నుండి అన్ని రకాల సరుకుల ధరలు అమాంతం పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఈ పెంచిన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించకపోతే, భవిష్యత్తులో సీపీఐ, అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమం లో లెక్చరర్స్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, బొంగు అరుణ్ కుమార్ గౌడ్, హైకోర్టు కాలనీ డివిజన్ అధ్యక్షులు చెంది వెంకట్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల కార్యదర్శి కొప్పుల సరిత, ఏఐటీయూసీ మండల కార్యదర్శి పట్టేటి శేఖర్, అధ్యక్షుడు గోల్కొండ నాగరాజు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఇసంపల్లి వెంకట్, డీహెచ్‌పీఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి పాల్వాయి సురేందర్, మండల బీఓసీ నాయకులు బొడ్డు శ్రీను, సామ్యూల్, వివిధ శాఖల కార్యదర్శులు సౌజన్య, శివజ్యోతి, వెంకట్, చంటి, సుజాత, గిరి, రమేష్, వీరస్వామి ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వందలాదిమంది దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు

## కాప్రా మండల తాసిల్దార్ బైరెడ్డి రాజేష్



**కాప్రా ,మే 16 (జనం సాక్షి )** వందలాదిమంది దాహార్తి తీర్చేందుకు ఈసిఎల్ నడిబొడ్డున చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని కాప్ర మండల తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ వద్ద కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ కుషాయిగూడ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి డిస్టిక్ గవర్నర్ ఇన్నారెడ్డి కళ్లెం కృష్ణారెడ్డి కుషాయిగూడ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా,సభాధ్యక్షులు లయన్స్ క్లబ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ అధ్యక్షులు, కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి అధ్యక్షతన ముఖ్య అతిథిగా విచ్చేసిన కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ డిస్ట్రిక్ట్ 320 సి గవర్నర్ లయన్ ఇన్నారెడ్డి , గవర్నర్ ఎలెక్ట్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బాటసారూలతోపాటు బాధితుల దాహాన్ని తీర్చడానికి ఈసీఐఎల్ పోలీస్ స్టేషన్ వద్ద జనసంద్రం ఉన్నచోట చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అనేక కళాశాలల పాఠశాలల సముదాయమైన ఈసీఎల్ చౌరస్తాలో ప్రతినిత్యం వేలాది మంది విద్యార్థులు బాటసారులు వెళుతుంటారని వారికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అభినందించారు. ఇటీలైజ్ క్లబ్లో కాప్రా ప్రెస్ క్లబ్ లో ప్రతినిత్యం ఏదో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ అధ్యక్షులు లయన్ జ్యోతిర్మయ చారి సేవలను డిస్టిక్ గవర్నర్లు ఎన్నారెడ్డి కృష్ణారెడ్డి తహసిల్దార్లు సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ, లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ అధ్యక్షుడు లయన్ జ్యోతిర్మయాచారి సేవా కార్యక్రమాలను , కుషాయిగూడ పోలీసుల ప్రజా సేవా కార్యక్రమాల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న, సుధాకర్ రెడ్డి, సాయిలు, శ్రీనివాస్ విజయ్ సతీష్ కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మొదటి గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ మండా సురేష్ నాగన్న,కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్ కోశాధికారి వట్టిపల్లి సురేష్ ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు విజయ్,నర్సింగ్ గౌడ్,బాలరాజ్, రోజా రాణి ప్రసాద్లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ శేఖర్ రెడ్డి, నాయకులు మిట్టపల్లి విజయ్ గౌడ్ షేర్ మణమ్మ, వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంపై స్పందించిన కౌన్సిలర్ బేగం బీ

## చిన్నారులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన కౌన్సిలర్



**మొయినాబాద్, జనంసాక్షి, మే16:** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో ముస్లిం శ్మశానవాటిక రోడ్డు పక్కన గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దిమ్మె ఎత్తు తక్కువగా ఉండడంతో మరొక ఎతైన దిమ్మె ఏర్పాటు చేసేందుకు తాత్కాలికంగా ట్రాన్స్ఫార్మర్ ను ఇనుప స్టాండు పై ఉంచడంతో జరిగిన ఘటన లో ఇద్దరు చిన్నారుల గాయపడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో స్పందించిన 2వ వార్డు కౌన్సిలర్ బేగం బీ ఘటన జరిగి వారం గడిచిన ఆలస్యంగా తమ దృష్టికి రావడంతో తక్షణమే స్థానికులను అడిగి తెలుసుకొని విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరగా స్పందించిన అధికారులు వెంటనే తాత్కాలిక ఇనుప స్టాండు పై ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను ఎత్తుగా ఏర్పాటు చేసిన దిమ్మె పై పెట్టడం జరిగింది గాయపడిన చిన్నారులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోని ఆర్థిక సహాయం అందచేశారు ఇలాంటి సంఘటన వేరే ఎక్కడ జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని బాధితులకు ఆర్థిక సహాయం చేయాలని విద్యుత్ అధికారులను కోరగా వారు పై అధికారులతో మాట్లాడి బాధితులకు సహాయం అందేలా చూస్తామని తెలిపారు.

# అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలి

## మున్సిపల్ చైర్మన్‌కు సిపిఎం పార్టీ వినతి



**జనంసాక్షి ఫరూఖ్ నగర్** షాద్ నగర్ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా స్వంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిజమైన అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా, రాజకీయ పక్షపాతం లేకుండా వెంటనే కేటాయించాలని ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎన్ రాజు పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడుతూ షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్నారు. నిరుపేద ప్రజలకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని వారు విజ్ఞప్తిచేశారు. అదేవిధంగా పట్టణంలో అనేకమంది పేద ప్రజల సంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఇబ్బందికర పరిస్తితులు జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిజమైన వారిని గుర్తించి పారదర్శంగా కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేసారు.రెండో విడత అర్హుల జాబితాను వెంటనే ప్రకటించాలి,ఇండ్ల కేటాయింపులో అవినీతి, ఆలస్యం నివారించాలి,నిరాశ్రయ పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి ఇల్లు ప్రతి పేద కుటుంబానికి హక్కు దానిని వెంటనే అమలు చేయాలి,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు లక్ష్మి కావాలి రాజు మహమ్మద్ బాబు పారిజాత మీనాజీ బేగం లలిత శ్రీలత అంజమ్మ అంగోత్ లక్ష్మి శ్రీకాంత్ ముఖిత్ సంతోష తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించిన కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి



**మహేశ్వరం,మే16(జనంసాక్షి):** జూన్ లో నిర్వహించే సర్ పై పలు రాజకీయ పార్టీల నేతలతో కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...మ్యాపింగ్ పూర్తి స్థాయిలో జరిగేందుకు తమకు సహకరించాలని రాజకీయ నేతలను కోరారు.సర్ కు ముందే చనిపోయిన,డబుల్ ఓట్లను తొలగిస్తామన్నారు.రాజకీయ పార్టీల నేతలు సహకరించాలన్నారు.బీఎల్వోలు ఇంటింటికి తిరిగేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల నేతలు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో వైద్య సంరక్ష వృత్తి నిపుణుల 34వ వార్షికోత్సవ వేడుకలు



**ఖైరతాబాద్,మే16,(జనం సాక్షి) :** నిజాం ఇన్స్టిట్యూటఫ్ మెడికల్ సైన్సస్ (నిమ్స్) లో వైద్య సంరక్ష వృత్తి నిపుణుల 34వ వార్షికోత్సవ వేడుక లు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా నిమ్స్ డైరెక్టర్ డా.నగరి బీరప్ప హాజరై ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిం చారు.సంస్థ అభివృద్ధి ఒక్కరి కృషితో సాధ్యపడద ని, నిమ్స్‌లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి సమిష్టి శ్రమ వల్లే సంస్థ దేశవ్యాప్తంగా పేరు ప్రతిష్టలు సంపాదిం చుకుందని ఆయన పేర్కొన్నారు. వైద్య విద్యా రం గంలో నిమ్స్ దేశంలోనే ప్రముఖ స్థానంలో కొనసా గుతోందని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరి ష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని, ఇంకా ఉన్న కొన్ని చిన్న సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.యూనియన్ అధ్యక్షురాలు శాంతకుమారి మాట్లాడుతూ, నిమ్స్ పారామెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఎప్పు డూ ఉద్యోగుల సమస్యలను మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లి సామరస్యపూర్వకంగా పరిష్కరించేందు కు కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి చిన్న విషయా నికీ సమ్మెలు చేయడం యూనియన్ లక్ష్యం కాద న్నారు. డైరెక్టర్ డా.నగరి బీరప్ప సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయనే తిరిగి డైరె క్టర్‌గా కొనసాగాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కే. మహేష్ బాబు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించా రు. ముఖ్యంగా గ్రాట్యుటీ పెంపు చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, ఉద్యోగులు ఏ కేడర్‌లో చేరితే అదే కేడర్‌లో పదవీ విరమణ చేస్తున్నారని ఆవేద న వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలుగా సేవలు చేసినా పదోన్నతులు లభించకపోవడం బాధాకర మన్నారు. వెంటనే కేడర్ రివ్యూ చేపట్టి ఉద్యోగుల కు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో పాటు గతంలో అమలు చేసిన పీజీ ఇంక్రిమెంట్‌ను యథా విధిగా కొనసాగించాలని కోరారు.కార్యక్రమం లో ఉద్యోగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమా లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరిం చాయి.

# ఉప్పల్‌లో జరగనున్న మ్యాచ్‌కు నకిలీ టికెట్ల ముప్పు

## అధికారిక టికెట్లు ఉన్నవారికే స్టేడియంలో ప్రవేశం: సీపీ సజ్జనార్

**ఉప్పల్, మే 16 ( జనం సాక్షి ):** మే 22న ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఉప్పల్ వేదికగా జరగనున్న సన్రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ సందర్భంగా నకిలీ టికెట్ల మోసాలపై హైదరాబాద్ పోలీసులు కీలక హెచ్చరిక జారీ చేశారు. క్రికెట్ అభిమానుల ఉత్సాహాన్ని ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరగాళ్లు అధికారిక టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్‌ల మాదిరిగా కనిపించే నకిలీ వెబ్‌సైట్లు, యాప్‌లను రూపొందించి ప్రజలను మోసం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ విషయంపై నగర పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్ మరియు సైబరాబాద్ మాజీ సీపీ సజ్జనర్ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటివరకు 12 వేలకుపైగా నకిలీ టికెట్లు విక్రయించినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామని తెలిపారు. అభిమానులు సోషల్ మీడియా పోస్టులు, తెలియని లింకులు, అనధికారిక యాప్‌ల ద్వారా టికెట్లు కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. స్టేడియంలో ప్రవేశానికి కేవలం అధికారికంగా జారీ చేసిన అసలు టికెట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని, నకిలీ టికెట్లు కలిగిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించబోమని పోలీసులు స్పష్టం చేశారు. మ్యాచ్ రోజు భారీగా అభిమానులు వచ్చే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు. టికెట్లు కొనుగోలు చేసే ముందు వెబ్‌సైట్ యూఆర్ఎల్, భద్రతా గుర్తులు, అధికారిక భాగస్వాముల వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని పోలీసులు సూచించారు. ఎవరైనా మోసపోయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. క్రికెట్ అభిమానులు జాగ్రత్తగా వ్యవహరించి, అధికారిక ప్లాట్‌ఫారమ్‌ల ద్వారానే టికెట్లు కొనుగోలు చేసి సురక్షితంగా మ్యాచ్‌ను ఆస్వాదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# నీటి సమస్య పేరుతో బీఆర్ఎస్ డ్రామాలు చేస్తోంది



**రాజేంద్రనగర్,మే16(జనంసాక్షి)** ప్రజా సమస్యల పరిష్కారం కంటే రాజకీయ ప్రచారానికే "వాక్ ఫర్ వాటర్" పాదయాత్ర నిర్వహించారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నీటి సమస్య పేరుతో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన "వాక్ ఫర్ వాటర్" పాదయాత్రపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. కిస్మత్‌పూర్ వివేకానంద విగ్రహం నుంచి బండ్లగూడ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ఈ పాదయాత్ర ప్రజా సమస్యల పరిష్కారంకోసం కాకుండా రాజకీయ లబ్ధి కోసమే నిర్వహించారని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిస్థితులపై పూర్తి అవగాహన లేకుండా కార్తీక్ రెడ్డి, స్వామి గౌడ్ తదితర బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ప్రజలతో కాకుండా ఇతర ప్రాంతాల నాయకులను తీసుకువచ్చి రోడ్ షో నిర్వహించారని విమర్శించారు. నియోజకవర్గంలోని కాలనీల్లో మూడు రోజులకు ఒకసారి, పాత గ్రామాల్లో ప్రతిరోజూ తాగునీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. పైపులైన్ దెబ్బతినడం, మోటార్లు కాలిపోవడం, వాల్వ్ మరమ్మతులు లేదా విద్యుత్ సమస్యలు తలెత్తిన సందర్భాల్లో మాత్రమే ఒకటి లేదా రెండు రోజుల ఆలస్యం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ ఎప్పటికప్పుడు హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలో నీటి సమస్యలు లేకుండా ఉండేందుకు పదేళ్ల క్రితమే పోరాటం చేసి తాగునీరు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌దేనని పేర్కొన్నారు. ప్రజల్లో నిత్యం ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్న స్థానిక నాయకులపై అనవసర ఆరోపణలు చేయకుండా బీఆర్ఎస్ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామ్‌దాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, మాజీ యువజన అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు



**మొయినాబాద్, జనంసాక్షి, మే16:** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు చేవెళ్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దాదాపు 100 మంది యువకులు పాల్గొని రక్తదానం చేసి సామాజిక సేవా స్ఫూర్తిని చాటిచెప్పారు. చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు. అనంతరం మహనీయుల విగ్రహాలకు నివాళులర్పించారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పదవ తరగతి విద్యార్థుల్లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించి నగదు పారితోషకాలు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, యువతకు విద్యే భవిష్యత్తుకు బాట అని ఎమ్మెల్యే శ్రీ కాలే యాదయ్య గారు పేర్కొన్నారు. ప్రజాసేవతో పాటు విద్య, యువత అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వృద్ధ దంపతులే లక్ష్యంగా నేపాల్ ముఠా ఘాతుకం

**మల్కాజిగిరి మే 16 (జనంసాక్షి)** జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్‌లో సంచలనం సృష్టించిన దోపిడీ కేసును పోలీసులు ఐదు రోజుల్లోనే ఛేదించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ లో కమిషనర్ సుమతి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. కౌకూర్ లో నివాసం ఉంటున్న మురళీ మోహన్ నర్సిపురం (68) ఇంట్లో దోపిడీకి పాల్పడిన నేపాల్ ముఠాకు చెందిన నలుగురు నిందితులను పోలీసులు శనివారం అరెస్ట్ చేసి, వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించామని తెలిపారు. కౌకూర్ లోని మోహన్స్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో మురళీ మోహన్, ఆయన భార్య ఒంటరిగా ఉంటున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రాజేష్, మీనా అనే నేపాల్ కార్మికులు మరికొంతమందితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. పథకం ప్రకారం నిందితురాలు సబీనాను బాధితుడి ఇంట్లో పనిమనిషిగా చేర్పించారు. ఈ నెల 11న సర్వెంట్ క్వార్టర్స్‌లో మీనా పుట్టినరోజు వేడుక నెపంతో ఐదుగురు నిందితులు ఇంట్లోకి ప్రవేశించగా, మిగిలిన వారు బయట కాపలాగా ఉన్నారు. రాత్రి 8:30 గంటల ప్రాంతంలో ఇంట్లోకి చొరబడిన దుండగులు వృద్ధ దంపతులకు బలవంతంగా మత్తుమందు తినిపించి స్పృహ తప్పేలా చేశారు. అనంతరం వారి కాళ్లు, చేతులు కట్టేసి, గడ్డపారలతో బెదిరిస్తూ అల్మారాలను పగలగొట్టారు. ఇంట్లో ఉన్న సుమారు 60 తులాల బంగారు ఆభరణాలు, 15 కిలోల వెండి వస్తువులు, 3,000 యూఎస్ డాలర్లు, రెండు మొబైల్ ఫోన్లను, ద్విచక్ర వాహనాన్ని దొంగిలించారు. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు లా అండ్ ఆర్డర్, మల్కాజిగిరి సిసిఎస్, ఎస్ ఓ టి విభాగాలతో 6 ప్రత్యేక బృందాలను



ఏర్పాటు చేశామని. బెంగళూరు, లక్నో, నేపాల్ సరిహద్దులకు ఈ బృందాలను పంపించి. 250కి పైగా సీసీటీవీ కెమెరాలను పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల ఆచూకీ గుర్తించినట్లు తెలిపారు. గతంలో మొయినాబాద్‌లో జరిగిన ఓ దొంగతనంలోనూ ఈ ముఠాకు ప్రమేయం ఉన్నట్లు వేలిముద్రల ఆధారంగా గుర్తించామన్నారు. శనివారం సికింద్రాబాద్ రేతిఫైల్ బస్ స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న సునీత అలియాస్ సబీనా (28) బిస్వాల్ (30) కమల్ బహదూర్ (34) జంకర్ బహదూర్ అలియాస్ శంకర్ (38)లను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకొని దొంగిలించిన సొత్తును వాటాల వారీగా పంచుకున్నామని నిందితులు తెలిపారనీ అన్నారు. అరెస్ట్ అయిన నిందితుల నుండి వారు పంచుకున్న సొత్తును రికవరీ చేశామని వివరించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశామని తెలిపారు. కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

# దోమల నివారణతోనే డెంగ్యూకు అడ్డుకట్ట

- అల్వాల్ అధికారుల అవగాహన ర్యాలీ
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డిప్యూటీ కమిషనర్




**అల్వాల్, మే 16(జనంసాక్షి):** పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ దోమల నివారణకు సహకరించినప్పుడే డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులను అరికట్టగలమని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు స్పష్టం చేశారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మచ్చబొల్లారం వార్డు కార్యాలయం నుండి స్థానిక మార్కెట్ వరకు మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆయన భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమల వ్యాప్తి, ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహిస్తున్నామని, వర్షాకాలం ముంచుకొస్తున్న తరుణంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్లు, వ్యాపార సముదాయాల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిల్వ నీటిపై ఎంటమాలజీ సిబ్బంది నిరంతరం నిఘా ఉంచి, యాంటీ లార్వా ఆపరేషన్లను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈఈ సత్యనారాయణ, ఏఈ సమీర్, సూపర్వైజర్లు వేలు, గణేష్, రాజులతో పాటు ఎంటమాలజీ విభాగం సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదినం సందర్భంగా ఉపాధి కూలీలకు బట్టర్ మిల్క్ ప్యాకెట్లు

## అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్

**నవాబుపేట్ మే 16( జనం సాక్షి)** చేవెళ్లే నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదినం సందర్భంగా నవాబ్పేట్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బట్టర్ మిల్క్ ప్యాకెట్లను అందజేసిన నవాబుపేట్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతసింగ్, ఉపాధి కూలీలు వేసవి కాలంలో తీవ్ర ఎండలు వస్తున్న సందర్భంగా ఉపాధి కూలీలకు హాయిగా ఉండాలని కోరుకుంటూ ఉపాధి హామీ కూలీలు ఎమ్మెల్యే కాలే యాదయ్య పుట్టినరోజు సందర్భంగా నవవుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ఉపాధి కూలీలకు బట్టర్ మిల్క్ ప్యాకెట్లను కంపెనీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నవాబుపేట్ మండల పరిధిలోని వట్టిమినపల్లి, దాదాపూర్, నవాబు పేట్, ఎత్రాజ్పల్లి, తిమ్మారెడ్డిపల్లి, గ్రామాలలో కి వెళ్లి ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సందర్భంగా కూలీలు చల్లగా ఉండాలని ఆనందంతో ఐదు గ్రామాల ఉపాధి కూలీలకు బట్టర్ మిల్క్ ప్యాకెట్లు అందజేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదినం సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్, వైస్ చైర్మన్ బలవంత రెడ్డి, ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ వైస్ చైర్మన్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మాలీష్ బలవంత్ రెడ్డి,



ఎత్రాజ్పల్లి సర్పంచి జగన్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచి శేఖర్, లింగంపల్లి సర్పంచ్ శోభన్ పరమేశ్వర్, అత్తాపూర్ సర్పంచ్ సంతోష్ రెడ్డి, కేశవ్ పల్లి సర్పంచ్ అనిత మాణిక్యం, కడిచర్ల సర్పంచి శ్రీనివాస్, మాదారం సర్పంచ్ లావణ్య ప్రభాకర్, మీనపల్లి కలాన్ వెంకటమ్మ,మార్కెట్ కమిటీ డైరెక్టర్, కందాడ నరసింహారెడ్డి, చిట్టీపు రాజశేఖర్ రెడ్డి, కౌకుంట్ల వెంకటేష్, మహమ్మద్ ఖదీర్,మాజీ ఎంపీటీసీ ఎగ్బాల్, యావపూర్ బుచ్చయ్య,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,ఉప సర్పంచులు మండల సీనియర్ నాయకులు కందాడ నాగిరెడ్డి ,ఫీల్డ్ అసిస్టెంట్లు సత్యనారాయణ, వెంకటేశం మేటీలు, వివిధ గ్రామాల ఉపాధి కూలీలు వివిధ గ్రామాల పెద్దలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శివాలయంలో మాస శివరాత్రి పూజలు



**శామీర్ పేట, మే 16 (జనం సాక్షి )** ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వ హించారు. శుక్రవారం రాత్రి  మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురలీధర్ శర్మ ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేట కు చెందిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అలాగే ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలోని శివాలయాలలో మాసశివరాత్రి పూజలను నిర్వహించారు.

# కరడు కట్టిన అంతర్రాష్ట్ర సైబర్ ముఠా గుట్టురట్టు

శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ విభాగం డీసీపీ టి. సాయి మనోహర్ వివరాలు వెల్లడించారు. సెలిమ్ మొండల్, అబ్దుల్ అలీమ్ షేక్, సయ్యద్ హసిమ్ రెజా, మిజానుర్ రహ్మాన్ షేక్, బన్సీధర్, మెహబూబ్ ఆలం అన్సారీ అనే ఆరుగురిని ట్రాన్సిట్ వారెంట్‌పై అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించినట్లు తెలిపారు.
నిందితులు టెలికాం శాఖ వెరిఫికేషన్ పేరుతో బాధితులను నమ్మించి, హానికరమైన అప్లికేషన్లు ఉన్న మొబైల్ పరికరాలను కొరియర్ ద్వారా పంపించి, వారి సిమ్ కార్డులు, ఓటీపీలు, బ్యాంకింగ్ అలర్టులను తమ వైపు మళ్లించుకుని అనధికారికంగా డబ్బు ఉపసంహరించేవారని దర్యాప్తులో తెలిసింది. నిందితుల నివాసాల నుంచి 15 లక్షల రూపాయల నగదు, 6 మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, 5 సిమ్ కార్డులు, సిటీ బ్యాంక్ లేబుల్స్, వాయిస్ ట్రాన్స్‌మీటర్ కేబుల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ సాయి మనోహర్ ప్రజలకు సూచనలు జారీ చేశారు. ఫోన్ కాల్స్‌లో గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలు ఎక్కడా చెప్పవద్దని, కొరియర్ ద్వారా వచ్చే తెలియని డివైస్‌లలో సిమ్ కార్డులు వేయవద్దని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సైబర్ బాధితులకు 402 కోట్ల 3 లక్షల రూపాయలను రీఫండ్‌గా అందించగా, 2025 సంవత్సరంలోనే 182.97 కోట్లు రీఫండ్ చేశారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మాత్రం 38.57 కోట్ల రూపాయలను బాధితులకు తిరిగి అందించినట్లు డీసీపీ వెల్లడించారు.

# మాదాపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

సాగుతున్నామని, శేరిలింగంపల్లి ప్రజలు తనను సొంత కుటుంబ సభ్యుడిగా భావిస్తున్నారని, అందుకే ఎన్ని నిధులు అయినా తెప్పించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆశాభావం వ్యక్తం చేశారు.
భూగర్భ డ్రైనేజీ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, ఎక్కడా రాజీ పడకూడదని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం హరి శంకర్, డీజీఎం నరేందర్, మేనేజర్ సలోమణి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శనేశ్వర స్వామికి తైలాభిషేకం



**మోమిన్ పేట మే 16 (జనం సాక్షి) :**
అంగరంగ వైభవంగా ఎన్కతల శనీశ్వర స్వామికి ప్రత్యేక తైలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. రాత్రి 8 గంటల వరకు శని అమావాస్య శనీశ్వరుని జయంతి ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శనీశ్వరునికి ప్రీతి అయినా నల్లని నువ్వుల నూనె నల్లని గుడ్డలతో ప్రత్యేక తైలాభిషేకాలు చేశారు. ప్రత్యేక కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సతీమణి నందిని స్వామివారికి ప్రత్యేక తైలాభిషేకం చేశారు. ఎన్కతల గ్రామ సర్పంచ్ పటేల్ శ్రీకాంత్ గౌడ్ ఆమెకు ప్రత్యేక స్వాగతం పలికి ఆహ్వానించారు. తైలాభిషేకంలో పాల్గొన్న ప్రముఖులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి దూర ప్రాంతాల భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల పోలీసులు పాల్గొని బందోబస్తు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి నరేందర్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

# క్రీడా ప్రాంగణాన్ని కబ్జాకోరుల నుంచి కాపాడాలి



**శామీర్‌పేట, మే 16 (జనంసాక్షి):** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జగ్గంగూడ గ్రామంలో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణం కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జాకోరుల నుంచి కాపాడాలని జగ్గంగూడ మాజీ సర్పంచ్, కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో గ్రామ ప్రజల అవసరాల దృష్ట్యా క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారని, ప్రస్తుతం కొంతమంది కబ్జాకోరులు ఆ స్థలాన్ని ఆక్రమించి ప్రభుత్వ భూమిని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు కబ్జాకోరులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, వాస్తవ పరిస్థితులను విస్మరించి నివేదికలు తయారు చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు.ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులు ఇలా ప్రవర్తించడం గ్రామ ప్రజల్లో తీవ్ర ఆందోళన సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ భూములను కాపాడుతుంటే, మేడ్చల్ జిల్లాలో కొంతమంది అధికారులు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారులు కళ్లు తెరిచి ప్రభుత్వ స్థలాలను రక్షించాలని, గ్రామ ప్రజలకు ఉపయోగపడే క్రీడా ప్రాంగణ స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే సోమవారం జగ్గంగూడ ప్రధాన రహదారిని దిగ్బంధించి భారీ స్థాయిలో ప్రజా నిరసన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

# ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి
- మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,మే16(జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.శనివారం మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెలగూడ సామ యాదిరెడ్డి గార్డెన్ లో బీఆర్ఎస్ పార్టీ మండలాల సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలన్నారు.గ్రామస్థాయి నుంచి డివిజన్ స్థాయి నాయకులు సమష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్,పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగభగలకు 'మజ్జిగ' ఉపశమనం

- బాటసారుల దాహార్తిని తీర్చిన రాబిన్ హుడ్ ఆర్మీ, ఆస్కా ప్రతినిధులు
- అల్వాల్ మీసేవ ప్రాంగణంలో చల్లటి మజ్జిగ పంపిణీ



**అల్వాల్, మే 16 (జనంసాక్షి):**
ఎండ తీవ్రతతో అల్లాడిపోతున్న బాటసారుల దాహార్తిని తీర్చేందుకు రాబిన్ హుడ్ ఆర్మీ, ఆస్కా అల్వాల్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక మీసేవ ప్రాంగణంలో చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వాణి శ్రీనివాస్ దంపతుల ఆర్థిక సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి తాపానికి తట్టుకోలేక రోడ్లపై ప్రయాణిస్తున్న వందలాది మంది బాటసారులు, వాహనదారులు ఈ చల్లటి మజ్జిగను తాగి సేదతీరారు. ఎండలు మండిపోతున్న తరుణంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు. ఈ సేవా కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు ఎం. బ్రహ్మాచారి, రాజేశ్వరరావు, సాయి కిరణ్, రాజేశ్వర్, రంగారావు, నిర్మల్, ప్రమోద్, పద్మ చారి, శివానంద్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవో నూతన కార్యవర్గం

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విన్నపం

**ఇబ్రహీంపట్నం, మే 16 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నికైన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఊటు యశ్వంత్, కార్యదర్శి శ్రీనివాస్ రావు తో పాటు నూతన కార్యవర్గం సన్మానించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి నూతన టీఎన్జీవో నేతలను అభినందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్‌ను విన్నవించుకున్నారు. ఉద్యోగుల హక్కులు, సమస్యలు త్వరితగతిన పరిష్కరించడంలో టీఎన్జీవో సక్రియంగా పని చేస్తుందని నూతన నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రావు, వైస్ ప్రెసిడెంట్ రంగయ్య, కే. శశీనివాస్, నేతలు గాయత్రి, వాణి, సమంత, ఎం.డి. గౌస్, వెంకటేష్, శివతేజ, శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలి

### కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేష్ బాబు



**హయత్ నగర్, మే 16 (జనం సాక్షి) :**
హయత్‌నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు వేడుకలలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్‌నగర్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2ల ఆధ్వర్యంలో విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటాలిటీ వారి సహకారంతో కళాశాల ఆవరణలో "మీ ఆరోగ్యం, మా ప్రాధాన్యత" అనే ఇతివృత్తం తో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో విద్యార్థులు, సిబ్బంది, స్థానిక నివాసితులకు జనరల్ హెల్త్ చెక్-అప్, బ్లడ్ ప్రెజర్, షుగర్ టెస్ట్, హార్ట్ చెక్-అప్, డాక్టర్ సలహా మేరకు ఉచిత మందులు వంటి సేవలను అందించారు. వైద్య బృందం ఆరోగ్య సంరక్షణ, జీవనశైలి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ డా. పి. సురేష్ బాబు మార్గదర్శకత్వంలో జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఇ. యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవి శిబిర కార్యకలాపాలను సమన్వయం చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజ సేవకు కళాశాల కట్టుబడి ఉందని, ఇలాంటి శిబిరాలు స్థానిక సమాజానికి ఆరోగ్య సేవలను అందుబాటులోకి తెస్తాయని తెలిపారు. ఆసుపత్రి బృందానికి, వాలంటీర్లకు వారి అంకితభావ సేవలకు ఎన్ఎస్ఎస్ యూనిట్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో విజయ హాస్పిటల్ డా. కె. మల్లేష్, వైద్య సిబ్బంది, కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి.ఇందిర, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డా.డి.మధు, అకడమిక్ కో ఆర్డినేటర్ డా బి.నరసింహ, లైబ్రేరియన్ డా.ఏ.దుర్గాప్రసాద్ , ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ .కె అనిత, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, సమీప ప్రాంతాల ప్రజలు ఈ సేవలను వినియోగించుకున్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు





- **నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా : ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల, మే 16 (జనంసాక్షి) :** చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే కాలే యాదయ్య తన పుట్టిన రోజు సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి బాలాజీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే యాదయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతోపాటు పట్టణ కేంద్రంలో ఉన్న మహనీయుల విగ్రహాలకు పూల మాలాలలు వేశాడు. అనంతరం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద కాంటీనెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతరం కేజీఆర్ గార్డెన్ వరకు ర్యాలీగా వెళ్లి ప్రత్యేంగా ఏర్పాటు చేసిన జన్మదిన కేకును ఎమ్మెల్యే కట్ చేశారు. ఈ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న హట్రిక్ ఎమ్మెల్యే యాదయ్య అంటు కేక్ తినిపించి యాదన్న జిందాబాద్ అంటు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. 211 మంది రక్త దానం చేసిన దాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఎమ్మెల్యే యాదయ్యకు చేవెళ్ల ఆర్డీవో పార్ధసిం హారెడ్డి తోపాటు నియోజకవర్గంలోని మండలాలకు చెందిన ఆయా శాఖల అధికారులు ప్రత్యేకంగా ఎమ్మెల్యేను సన్మానించారు. అలాగే ఎమ్మెల్యే యాదయ్య పుట్టిన రోజు వేడుకలకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన స్వామిజీ అప్పాజీ తోపాటు జోగిని హజరు అయ్యి ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... తనపై ఉన్న అభిమానంతో ఇంత పెద్ద మొత్తంలో చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు తరలి వచ్చి తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన జీవితం ప్రజాసేవకే అంకితం చేస్తానని అన్నారు. నిరంతరం చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం పని చేస్తానాని స్పష్టం చేశారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజల రుణాపడి ఉంటానాన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మన్ ఏలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్ మున్సిపల్ చైర్పర్సన్లు సమతావెంకట్ రెడ్డి, సాత ప్రవీణ్ కుమార్, శాబాద్ సోనియా దర్శన్, వైస్ చైర్మెన్ రాము గౌడ్, చేవెళ్ల, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, గుడిమాల్కపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎం.యాదగిరి, మాజీ సర్పంచ్, చేవెళ్ల కౌన్సిలర్ బండారు శైలజాఆగి రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణనాయక్, సుచితబల్వంత్ రెడ్డి, దావల్గారి గోపాల్ రెడ్డి, కళ్యాణి యాదగిరి, సర్పంచ్ లు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ముత్తంగి లావణ్య రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మొయినాబాద్ మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి గోనే సరితారెడ్డి, గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే యాదయ్య కుటుంబ సభ్యులు, చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, షాబాద్, శంకర్పల్లి, మొయినాబాద్, నవాబ్ పేట తదితర మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అబిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**సర్పంచ్ మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి**

**శంకర్ పల్లి, మే 14(జనంసాక్షి)** మండలంలోని మహాలింగాపురం గ్రామంలో గురువారం సర్పంచ్ మాచ్చన్న గారి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ..బడికి పోదాం చదువుకుందాం అంటూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...5-14 సంవత్సరాల పిల్లలందరినీ బడిలో చేర్పించడంతో పాటు మధ్యలో బడి మానేసిన పిల్లలను తిరిగి బడులలో చేర్పించాలని,పిల్లల్ని పనికి కాకుండా బడికి పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంతేకాకుండా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# భక్తి మార్గంలోనే దేశభక్తి

**సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంలో ఆధ్యాత్మికవేత్త విష్ణుమూర్తి**

అల్వాల్, మే 16 (జనంసాక్షి): ప్రతి హిందువు ఆధ్యాత్మిక చింతనను అలవరచుకోవడం ద్వారా దైవభక్తితో పాటు దేశభక్తిని కూడా పెంపొందించుకోవచ్చని ఆధ్యాత్మికవేత్త, సామాజిక సేవకుడు భోగ విష్ణుమూర్తి పేర్కొన్నారు. శనివారం అల్వాల్ పట్టణంలోని సిటిజన్ కాలనీ స్వయంభూ ఆంజనేయ ఆలయం, పాత అల్వాల్‌లోని ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం, మచ్చ బొల్లారం సంజీవిని ఆంజనేయ ఆలయాల్లో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పఠనం ద్వారా సమాజంలో క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని వివరించగా, ఈ పారాయణంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## మామిడికుంట ఆంజనేయ స్వామి సన్నిధిలో హనుమాన్ చాలీసా పారాయణం



**దుద్యాల, మే 16 ( జనం సాక్షి):** మండల పరిధిలోని చిల్మల్ మైలారం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ మామిడికుంట ఆంజనేయస్వామి ప్రసిద్ధ ఆలయంలో శనివారం హనుమాన్ చాలీసా పారాయణం వైభవంగా జరిగింది. అంతకుముందు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి రావులపల్లి మాజీ సర్పంచ్ రమేష్ ,మాజీ జడ్పి వైస్ చైర్మన్ కృష్ణ, హనుమంతు,రాంచంద్రయ్య,రాజ్ కుమార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు 'మీ సురక్ష' కవచం

**డీసీపీ ఉషారాణి భద్రతా సూచనలు**

**అల్వాల్, మే 16(జనంసాక్షి):** నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా శాంతిభద్రతల పరిరక్షణకు సాంకేతికతను జోడించి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని మల్కాజిగిరి కమిషనరేట్ మహిళా భద్రతా విభాగం డీసీపీ టి. ఉషారాణి తెలిపారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు, అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చ బొల్లారం వి.బి. సిటీ అపార్ట్‌మెంట్లలో శనివారం 'మీ సురక్ష' అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ ఉషారాణి మాట్లాడుతూ.. అపార్ట్‌మెంట్లలో నివసించే వారు తమ ఇంట్లో పనిచేసే సహాయకులు, సెక్యూరిటీ గార్డులు మరియు అద్దెకు దిగేవారి పూర్తి వివరాలను 'మీ సురక్ష' యాప్ లేదా గూగుల్ లింక్ ద్వారా పోలీసులకు అందజేయాలని సూచించారు. ముఖ్యంగా 70 ఏళ్లు పైబడిన వృద్ధుల భద్రత కోసం ప్రత్యేక వెరిఫికేషన్ చేపడుతున్నామని, మే 17 నుంచి కమిషనరేట్ వ్యాప్తంగా 20 రోజుల పాటు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని వివరించారు. అనుమానిత వ్యక్తులపై నిఘా ఉంచడం ద్వారా నేరరహిత సమాజానికి ప్రతి పౌరుడు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ట్రాఫిక్ సీఐ పవన్ కుమార్ రెడ్డి, లా అండ్ ఆర్డర్ డీఐ వీరబాబు, ఎస్సైలు దేవేందర్, కిషోర్ మరియు పెద్ద సంఖ్యలో నివాసితులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజం





- **ఉద్యోగానికే పదవి విరమణ కానీ సమాజ సేవకు కాదు..డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలు**
- **తలకొండపల్లి ఎంపీడీవో శ్రీకాంత్, రాంనగర్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి**

**తలకొండపల్లి మే16(జనంసాక్షి):**
విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని తలకొండపల్లి ఎంపీడీవో శ్రీకాంత్, రాంనగర్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సెరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలు పదవీ విరమణ సందర్భంగా శనివారం మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామ సమీపంలోని పద్మ గార్డెన్‌లో మండల సేరికల్చర్ పట్టు పరిశ్రమ రైతుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీకాంత్,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,సేరికల్చర్ ఆదర్శ రైతు శక్రు నాయక్ మాట్లాడుతూ..రంగారెడ్డి జిల్లా సేరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ గా పట్టు పరిశ్రమను ప్రోత్సహించడానికి శక్తి వంచన లేకుండా నిబద్ధతతో కృషి చేశారని కొనియాడారు.డిడి ముత్యాలు తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్దతో పనిచేశారని, కిందిస్థాయి అధికారులతో పాటు రైతులతో, స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించేలా పర్యవేక్షించారన్నారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్‌గా ఏడు సంవత్సరాలు పని చేసి, ప్రస్తుతం ఖమ్మం జిల్లా సేరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నానన్నారు.తాను గతంలో ఇక్కడ పనిచేసిన సేవలను గుర్తించి పట్టు పరిశ్రమ రైతులు నా పదవి విరమణ సన్మాన కార్యక్రమం చేయడం గర్వంగా ఉందన్నారు. ఉద్యోగరీత్యా ఎన్ని ఒడిదుడుకులు ఉన్న పట్టు పరిశ్రమను రైతులకు లాభసాటిగా చేకూర్చేందుకు కృషి చేశానని ఆయన అన్నారు.వృత్తిరీత్యా నిత్యం రైతులతో మమేకమవుతూ సేరికల్చర్ రంగాన్ని ప్రోత్సహించడానికి రైతులతో కలసి ఉన్న రోజులు మర్చిపోలేని అనుభూతులు అని అన్నారు.ఉద్యోగానికే పదవీరమణ కానీ చేసేవృత్తికి కాదని ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండి సెరికల్చర్ రంగాన్ని అభివృద్ధి చేయడానికి తగిన సలహాలు సూచనలు ఎప్పుడూ అందిస్తానని తెలిపారు.తదనంతరం పదవి విరమణ పొందుతున్న డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలు శ్రీలత దంపతులకు జ్ఞాపికను బహుకరించి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేరికల్చర్ ఎస్ఓ సందీప్,ఏపీవో కృష్ణయ్య,పద్మ నర్సింగ్ హోమ్ డాక్టర్ హేమ్ లాల్,సేరికల్చర్ జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత శక్రునాయక్,కోరింతకుంట తాండ సర్పంచ్ సరోజ రవీందర్ నాయక్,పంచాయితీ కార్యదర్శి శ్రీశైలం, రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లో గ్లెండేల్ అకాడమీ విద్యార్థుల సత్తా

**హ్యూమానిటీస్‌లో 99 శాతం తో అదితి స్వప్నిల్ బజాజ్ సిటీ టాపర్**

**సిబిఎస్ఈ గ్రేడ్ XII బోర్డు పరీక్షల్లో గ్లెండేల్ అకాడమీకి 100% ఉత్తీర్ణత**

హైదరాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని గ్లెండేల్ అకాడమీ, 2026 సిబిఎస్ఈ గ్రేడ్ XII బోర్డు పరీక్షల్లో అద్భుత ఫలితాలను నమోదు చేసింది. పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించగా, విద్యార్థులు నగర టాపర్లలో స్థానం సంపాదించారు. హ్యూమానిటీస్ విభాగంలో అదితి స్వప్నిల్ బజాజ్ 495/500 (99%) మార్కులతో హైదరాబాద్ సిటీ టాపర్‌గా నిలిచింది. వాణిజ్య విభాగానికి చెందిన శౌర్య లోయా 484/500 (96.8%) మార్కులు సాధించగా, వన్ష్ పొద్దార్ 483/500 (96.6%) మార్కులు సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులు కూడా సిబిఎస్ఈ గ్రేడ్ XII పరీక్షల్లో నగర స్థాయి టాప్ ప్రదర్శనకారులలో చోటు దక్కించుకున్నారు. అదితి సాధించిన విశేష ఫలితం, అలాగే శౌర్య మరియు వంశ్ ప్రదర్శించిన ప్రతిభ విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, విద్యా ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. అదే సమయంలో, సమతుల్యమైన మరియు భవిష్యత్ దృష్టితో కూడిన విద్యా వాతావరణం ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దడంలో గ్లెండేల్ అకాడమీ నిబద్ధతను మరింత బలపరిచింది.



Aditi Swapnil Bajaj



Shaurya Loya



Vansh Poddar

విద్యార్థులను అభినందిస్తూ గ్లెండేల్ అకాడమీ డైరెక్టర్ మిను సలూజా మాట్లాడుతూ, “99% మార్కులతో అదితి బజాజ్ నగరంతో పాటు రాష్ట్ర టాపర్‌గా నిలిచే అవకాశముంది. మా ముగ్గురు టాపర్లు అత్యుత్తమ మార్కులు సాధించగా, మొత్తం బ్యాచ్ 100% ఉత్తీర్ణత సాధించడం మా కోసం గర్వకారణం. ‘లీడర్ ఇన్ మీ’ పాఠశాలగా నాయకత్వం, ప్రతిభ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలనే మా లక్ష్యానికి ఈ ఫలితాలు అద్దం పడుతున్నాయి. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందానికి హృదయపూర్వక అభినందనలు” అని తెలిపారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, ఈ ఫలితాలు విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో ఏర్పడిన బలమైన విద్యా మరియు వ్యక్తిత్వ వికాస పునాదిని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొంది. గ్లెండేల్ అకాడమీ, విద్యా క్రమశిక్షణ, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత మరియు సమగ్ర విద్యార్థి అభివృద్ధిని సమన్వయం చేస్తూ నాణ్యమైన విద్య అందించడంలో తన నిబద్ధతను కొనసాగిస్తోంది. తరగతి గదుల్లోనే కాకుండా జీవితంలోని ప్రతి రంగంలో విద్యార్థులు రాణించేలా వారిని తీర్చిదిద్దుతోంది.

# జస్టిస్ జి. చంద్రయ్య మరణం న్యాయ రంగానికి తీరని లోటు

## సంతాపం తెలిపిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**ముషీరాబాద్, మే 16 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ ఛైర్మన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ప్రముఖ న్యాయ కోవిదులు జస్టిస్ జి. చంద్రయ్య మరణం న్యాయ రంగానికి, ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాల సామాజిక న్యాయ పరిరక్షణకు తీరని లోటనీ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. జస్టిస్ చంద్రయ్య ఆకస్మిక మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ క్లిష్ట సమయాన్ని తట్టుకునే శక్తిని, మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని వేడుకుంటున్నామన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం వంటి ఒక సాధారణ గ్రామీణ నేపథ్యం నుండి, నిరుపేద వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినప్పటికీ... కేవలం తన స్వయంకృషి, అకుంఠిత పట్టుదల, నిబద్ధతలతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన ధీశాలి జస్టిస్ చంద్రయ్య. సమాజంలో వెనుకబడిన వర్గాల నుండి వచ్చే ఎందరో యువతీ యువకులకు ఆయన జీవితం ఒక గొప్ప మార్గదర్శకమన్నారు. జస్టిస్ చంద్రయ్య అత్యంత ఆత్మీయులనీ, ఏ కార్యక్రమానికి ఆహ్వానించినా, ఎంత బిజీగా ఉన్నప్పటికీ తప్పనిసరిగా హాజరయ్యేవారనీ, ముఖ్యంగా “అలయ్ బలయ్” కార్యక్రమానికి ప్రతి సంవత్సరం ఎంతో ఆప్యాయతతో విచ్చేసి అందరితో మమేకమయ్యేవారనీ చెప్పారు. వెనుకబడిన వర్గాలు, నిరుపేదల పట్ల వారికి ఉన్న నిబద్ధత అసాధారణమని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరగాలనే తపనతో వారు జీవితాంతం కృషి చేశారనీ కొనియాడారు. న్యాయమూర్తిగా వారు అందించిన సేవలు, ఇచ్చిన తీర్పులు ఎల్లప్పుడూ చట్ట పరిధిని దాటకుండానే మానవీయ విలువలకు, నిష్పాక్షికతకు అద్దం పట్టాయి. ముఖ్యంగా తెలంగాణ మానవ హక్కుల కమిషన్ తొలి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత, క్షేత్రస్థాయిలో పర్యటించి సామాన్యుల హక్కుల రక్షణ కోసం వారు పడిన తపన ప్రశంసనీయం. బలహీన వర్గాల, అణగారిన ప్రజల సమస్యల పట్ల వారికున్న చిత్తశుద్ధి ఎనలేనిదనీ, అత్యున్నత స్థానాల్లో ఉన్నప్పటికీ ఎంతో నిరాడంబరంగా, సరళంగా ఉండే మహోన్నత వ్యక్తిత్వం వారిదన్నారు. ప్రజా హితం కోరి వారు చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తాయనీ చెప్పారు.

# భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ స్టేట్ సెక్రటరీగా పి.రామన్ సింగ్



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ స్టేట్ సెక్రటరీగా(ఆఫీస్) పి.రామన్ సింగ్ నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ ఆఫీస్ బేరర్స్, కార్యనిర్వాహక సభ్యులను ప్రకటించింది. ఇందులో భాగంగా బిజెపి మోర్చ సీనియర్ నాయకులు రామన్ సింగ్ ను ఆఫీస్ స్టేట్ సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా రామన్ సింగ్ మాట్లాడుతూ... తన మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తూ, ప్రధాని మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా రామన్ సింగ్ కు కుటుంబ సభ్యులు, మిత్రులు, పార్టీ కార్యకర్తలు, శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యమకారుల త్యాగాలకు కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట

- ప్రత్యేక కమిటీ ఏర్పాటు ఆత్మగౌరవాన్ని నిలబెట్టే చర్య
- తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతె శోభన్ రెడ్డి

**సికింద్రాబాద్, మే 16 (జనంసాక్షి) :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సాధనలో కీలక పాత్ర పోషించిన తొలి దశ, మలిదశ ఉద్యమకారుల సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు, గౌరవ పరిరక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే చర్య అని ఆయన అభినందించారు. శనివారం తార్నాక డివిజన్‌లోని తన నివాసంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి వారి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలను అధికారికంగా గుర్తించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేయడం ఉద్యమకారులకు దక్కిన గొప్ప గౌరవమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక మంది యువకులు ప్రాణత్యాగాలు చేయగా, మరికొందరు పోలీసు కేసులు, జైలు జీవితం, శారీరక మానసిక ఇబ్బందులను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. అలాంటి





ఉద్యమకారులకు గుర్తింపు కల్పించాలనే డిమాండ్ ఎన్నో ఏళ్లుగా కొనసాగుతుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, వారి సేవల ప్రామాణికత నిర్ధారణ, సంక్షేమ చర్యల రూపకల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖ ద్వారా జీఓ ఆర్టీ నం.679 జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు ఛైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్‌తో పాటు మోతే శోభన్ రెడ్డి నియమితులయ్యారు. ఉద్యమకారులను గుర్తించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, అర్హులైన వారికి గౌరవం, సంక్షేమ సదుపాయాలు కల్పించే దిశగా కమిటీ సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు మోతే శోభన్ రెడ్డి తెలిపారు.